మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

సోమవారం 5 ఫిబ్రవరి 2024 పేజీలు 8

# కెసిఆర్ బండారం బయట పెట్టిందే మేము

- కార్యకర్తలు ఛీ కొడుతున్న తగ్గని కెటిఆర్ అహంకారం
- లోక్‌సభ ఎన్నికల్లో 10 స్థానాలు బిజెపికే
- బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి - బండి సంజయ్



**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ అవినీతి పాలనపై ఆయన బండారాన్ని ఆనాడే ఆధారలతో సహా బయటపెట్టింది తామే నంటు బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ ఎంపి బండి సంజయ్ అన్నారు. సొంత పార్టీ కార్యకర్తలు ఛీ కొడుతున్నా మాజీ మంత్రి కెటిఆర్ అహంకారం ఏమాత్రం తగ్గలేదు అని కెటిఆర్ కండ కావరమే బీఆర్‌యస్ కొంప ముంచింది అని ఆయన విమర్శించారు. ఆదివారం సాయంత్రం జిల్లా బిజెపి కార్యాలయంలో మహబూబ్‌నగర్ పార్లమెంట్ ప్రవాస్ యోజన కార్యక్రమం జరిగింది. ముఖ్యఅథితిగా హాజరైన బండి సంజయ్ మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తమ పార్టీ 10 స్థానాలు కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రవాస్ యోజన కార్యక్రమమం అనంతరం బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. ఆర్‌యస్‌కు ఓట్లు వేస్తే మూసీలో వేసినట్లేనని ఆయన అన్నారు. కాంగ్రెస్ బిఆర్‌యస్ కలసి ఆడుతున్న నాటకాన్ని ప్రజలు గమనించాలని కోరారు. ఈ ఎన్నికల్లో బిఆర్‌యస్ 3వ స్థానంకు చేరుకుంటుందని అన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి వచ్చే అవకాశం లేదు అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చని కాంగ్రెస్‌కు ఓటు ఎందుకు వేయాలని ఆయన ప్రశ్నించారు. ఈ సమావేశంలో బిజెపి జాతీయ ఉపాధ్యాక్షురాలు డికె అరుణ, కార్యవర్గ సభ్యులు మాజీ ఎంపి ఎపి జితేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ రాంచందర్ రావు, నాయకులు బంగారు శృతి, చిత్తరంజన్‌దాస్, జిల్లా పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గోన్నారు.

# పూలే, అంబేద్కర్ లు జాతి నిర్మాతలు

- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి





**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** మహాత్మ జ్యోతిరావు పూలే , డాక్టర్ బిఆర్ అంబేద్కర్ లు జాతి నిర్మాతలు స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం హన్వాడ మండలం పెద్ద దర్పల్లి లో మహాత్మ జ్యోతిరావు పూలే , అంబేద్కర్ విగ్రహాలను మహబూబ్ నగర్ ఎంపి మన్నె శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. పూలే, అంబేద్కర్ ఇద్దరు కూడా అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసారని. రాజ్యాంగం శిల్పి, స్వాతంత్ర్య భారత తొలి న్యాయ మంత్రి గా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఖ్యాతి గడించారు అని ఆయన చెప్పారు. రాజు,సైనికుడు, విద్యావంతులు , నిరక్షరాస్యుడు, పేద ధనిక అనే బేధం లేకుండా అన్ని కులాల కు మతాలకు అందరికీ ఓటు హక్కు ను అందించడమే కాకుండా, ప్రజలకు సమాన హక్కులను పొందటానికి రాజ్యాంగం రచించారని ఆయన చెప్పారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం బాలికల విద్య కోసం సామాజిక సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డారని . మహాత్మ జ్యోతిరావు పూలే, ఆయన భార్య సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు అని ఆయన తెలిపారు. మహిళలకు మరియు అణగారిన కులాల ప్రజలకు విద్యను అందించే విధంగా ఆయన కృషి చేసారని ఆయన తెలిపారు. ఎందరికో విద్య దానం చేసారని, బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించి ఆదర్శ దంపతులు గా కీర్తించబడ్డారని ఆయన అన్నారు. విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంఘ సంస్కర్త కూడా పూలే అని. సామాజిక ప్రజాస్వామ్యం సాధించటం భారత దేశానికి ముఖ్యమనే మహత్తర సందేశాన్ని అందించిన మహాత్మ పూలే తన గురువు అని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నాడు ప్రకటించారు అని ఆయన చెప్పారు. ఇలాంటి గొప్ప మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించడం సంతోషకరమైన విషయం అని ఆయన చెప్పారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య కు వైద్యానికి పెద్ద పీట వేసిందని, మీ పిల్లలు పెద్ద చదువులు చదివి వారి కాళ్లపై తాము నిలబడడమే కాకుండా, పదిమందికి ఉపాధి అవకాశాలు పెరగేలా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. పాఠశాల లకు సంబంధించిన ఏ సమస్య లకైనా నన్ను సంప్రదించండి అని, విద్య వ్యవస్థ ను బలోపేతం చేసేందుకు కృతనిశ్చయంతో ఉన్నాం అని ఆయన స్పష్టం చేశారు. అలాగే ప్రతి ఒక్కరూ తప్పకుండా తమ కుటుంబానికి ఆరోగ్య భీమా తప్పక తీసుకోవాలి అని, క్లిష్ట పరిస్థితుల్లో మనకు శ్రీరామరక్ష గా ఆరోగ్య భీమా ఉపయోగపడుతుంది అని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ గిడ్డంగుల చైర్మన్ రజినీ సాయిచంద్, ఎస్ పి వెంకటేష్ , సిరాజ్ ఖాద్రి, యంపిపి బాలరాజు, మునెమ్మ, సుధాకర్ రెడ్డి, బాలా గౌడ్, యాదయ్య, మాజీ సర్పంచ్ కె.వెంకన్న , మాజీ ఉప సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు జిల్లెల చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు టంకర కృష్ణయ్య యాదవ్, లక్ష్మణ్ యాదవ్, యాదవ రెడ్డి, లింగం నాయక్, నవనీత, యాదయ్య, గ్రామ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాలమూరు న్యాయ యాత్రకు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

- వంశీచంద్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయం
- కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కాయితి ఆశాదీప్ రెడ్డి



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు, మాజీ ఎమ్మెల్యే, మహబూబ్ నగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి చేపట్టిన పాలమూరు న్యాయ యాత్రకు అడుగడుగున ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కాయితీ ఆశాదీప్ రెడ్డి అన్నారు. పాలమూరు న్యాయ యాత్రలో భాగంగా నాలుగవ రోజు నారాయణపేట నియోజకవర్గం ధన్వాడలో కొనసాగింది, ఆదివారం కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామానికి చెందిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కాయితి ఆశాదీప్ రెడ్డి న్యాయ యాత్రలో పాల్గొని వంశిచంద్ రెడ్డి తో కలిసి నడిచారు, పాలమూరు ప్రగతి కోసం చేపట్టిన న్యాయ యాత్రకు ప్రజలందరూ కలిసి నడవాలని ఆశాదీప్ రెడ్డి కోరారు, న్యాయ యాత్రలో ప్రజల నుండి మంచి స్పందన వస్తుందని, వంశీచంద్ రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు, పదేళ్లుగా వెనుకబడిన పాలమూరు జిల్లాను, అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందన్నారు, పార్లమెంటు ఎన్నికల్లో వంశీచంద్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆశాదీప్ రెడ్డి కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వివాదాస్పదంగా మారిన క్రషర్ మిషన్ ఏర్పాటు పంచాయతీ



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండలం పరిధిలోని చౌడూర్ గ్రామ శివారులో ఏర్పాటు చేసే క్రషర్ మిషన్ ఏర్పాటు రోజు రోజుకు వివాదంగా మారుతుంది.గత నాలుగు నెలల పాటు గ్రామ సమీపంలో ఉన్న రైతులు ప్రజలు తమ గోడును ప్రభుత్వానికి , అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోయింది. ఎవరి పనులు వారు చేసుకుంటూనే ఉన్నారు. గ్రామస్తుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని నోటి మాటతో చెప్పి సమయం దాటవేస్తున్నారు.ఆ గ్రామస్థులు మండల తహశీల్దార్ కు, జిల్లా కలెక్టర్ కు, జిల్లా మైనింగ్ అధికారులకు, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి రాష్ట్ర కార్యాలయంలో ఫిర్యాదు చేశామని అయినా కూడా సంబంధించిన అధికారులు తమ గోడును పట్టించుకోవడం లేదని అంటున్నారు. ఇప్పుడే పట్టించుకోని అధికారులు క్రషర్ మిషన్ ఏర్పాటు చేసిన అనంతరం ఎవరు పట్టించుకుంటారు అని ఆందోళనకు గురవుతున్నారు. హై కోర్టు నుండి నోటీసు ఇచ్చారు అని చుట్టూ ఉండే రైతులు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. ఈ సమస్యపై అధికారులు ఏవిధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే,ఒక వైపు రాజకీయ నాయకుల ప్రమేయంతో పరిస్థితి మరింత రాజుకునే విధంగా కనపడుతుంది.రాజకీయ నాయకులు అధికారులు ఎవరికి న్యాయం చేస్తారో చూడాలి.

## జన్మదిన వేడుకలు



**కృష్ణ మేజర్ న్యూస్ :** బిఆర్ఎస్ ముఖ్య నాయకులు రాజుల ఆశిరెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.మక్తల్ పట్టణంలోని తన నివాసంలోని వేడుకలో జిల్లా సర్పంచ్ల సంఘం మాజీ ఉపాధ్యక్షులు, చేగుంట మాజీ సర్పంచ్ వై.శివప్ప శాలువా, గజమాలతో ఆశిరెడ్డికి ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కీరప్ప గౌడ,జిందప్ప, దయానంద రెడ్డి, ఎల్లారెడ్డి,ఈశ్వర్, అశోక్, నర్సింహారెడ్డి ,తదితర నాయకులు పాల్గొన్నారు.

## మీరు పదవిలో ఉన్నా లేకున్నా లక్ష్మణ్ణే మాకు ఆదర్శం

### నవాబ్ పేట బీఆరెస్ శ్రేణులు





**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని బీఆరెస్ పార్టీ మండల నాయకులు మండల కేంద్రము లోని అంబేద్కర్ చౌరస్తాలో మండల అధ్యక్షుడు మాడెమోని నర్సిములు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మాజీ మంత్రి లక్ష్మారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారం లో ఉన్నా లేకపోయినా తమకు లక్ష్మణ్ణే ఎంఎల్ఏ అని కొనియాడారు.అనంతరం జడ్చర్ల నియోజకవర్గ కేంద్రంలో రక్తధాన శిబిరం వద్దకు వెళ్ళి రక్త దానం చేశారు.ఈ కార్యక్రమంలో యంపీపీ అనంతయ్య జడ్పీటీసీ రవిందర్ రెడ్డి మండల బీఆరెస్ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పక్కనే విద్యుత్ స్తంభాలు, ప్రమాదాలు తప్పవా

### రోడ్డు రవాణా అధికారులు స్పందించాలంటున్న వాహనదారులు..



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** రోడ్డు పక్కనే విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తున్నారు అని వాహనదారులు అంటున్నారు.మండల పరిధిలోని చౌడూరు గేటు– జంగమయ్యపల్లి మార్గ మధ్యలో ఏర్పాటు చేసే 11కేవీ విద్యుత్ సరఫరా కోసం ఏర్పాటు చేసే విద్యుత్ స్తంభాలు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అంటున్నారు.రోడ్డు రవాణా శాఖ అధికారులు స్పందించి దూరంగా ఉండేటట్లు స్తంభాలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

## కందలు గరిష్ఠ ధర క్వింటాలుకు 9221 వేరుశనగ క్వింటాల కు గరిష్ట ధర 7326

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ఆదివారం కందులు గరిష్ఠ ధర క్వింటాలుకు 9 వేల 221, వేరుశనగ క్వింటాల కు గరిష్ట ధర 7 వేల 326, మధ్యంతర ధర 6,470, కనిష్ఠ ధర 4 వేలు 261 ధర పలికిందని మార్కెట్ కార్యదర్శి భగవంతు తెలిపారు. ఒక రైతు 7 బస్తాలు,3 క్వింటాల 50 కిలోలు కందులు తెచ్చారని, అదేవిధంగా వేరుశనగ 294 మంది రైతుల ద్వారా 13 వేల 416 బస్తాలు, 4024.80 క్వింటాల వేరుశెనగ వచ్చిందని కార్యదర్శి తెలిపారు, రైతులకు గిట్టుబాటు ధరతో పాటు, తూకంలో ఇలాంటి అవకతవకలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు, వేరుశనగ మార్కెట్లోకి పెద్ద మొత్తంలో వస్తుందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కార్యదర్శి భగవంతు పేర్కొన్నారు.

## ఆర్థోపెడిక్ సర్జన్స్ రాష్ట్ర అధ్యక్షునిగా గద్వాల వాసి...

### - బిజ్జారం గ్రామానికి చెందిన డాక్టర్ యంగల్ తిమ్మారెడ్డి ఏకగ్రీవ ఎన్నిక



**గద్వాల మేజర్ న్యూస్:** ఆర్థోపెడిక్ సర్జన్స్ రాష్ట్ర అధ్యక్షునిగా గద్వాల వాసి డాక్టర్ యంగల్ తిమ్మారెడ్డి ఎన్నికయ్యారు. ఆయన స్వగ్రామం మల్దకల్ మండలం బిజ్వారం. ఆదివారం నాడు కరీంనగర్ లో జరిగిన తొమ్మిదవ ఆర్థోపెడిక్ సర్జన్స్ రాష్ట్రస్థాయి సదస్సులో తిమ్మారెడ్డిని ఏకగ్రీవంగా రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ప్రస్తుతం తిమ్మారెడ్డి ఉస్మానియా మెడికల్ కళాశాల మరియు జనరల్ హాస్పిటల్లో ప్రొఫెసర్, ఆర్థోపెడిక్ విభాగం అధిపతిగా విధులు నిర్వహిస్తున్నారు. గతంలో నిజామాబాద్ మెడికల్ కళాశాలలోనూ ఆయన ఆర్థోపెడిక్స్ విభాగం హెచ్ఓడిగా పనిచేశారు. గద్వాల ప్రాక్టీసింగ్ హైస్కూల్లో పదవ తరగతి వరకు చదివిన తిమ్మారెడ్డి, ఇంటర్ ఎంఏఎల్డీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అభ్యసించారు. ఎంసెట్ లో రాష్ట్రస్థాయిలో 11వ ర్యాంక్ సాధించి ఉస్మానియా మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ పూర్తి చేశారు. పీజీఐ కళాశాల చండీగర్ లో జనరల్ సర్జరీ, ఉస్మానియా మెడికల్ కళాశాలలో ఆర్థోపెడిక్స్ లో ఎమ్మెస్ పూర్తి చేశారు. 4,000 మంది ఎంబీబీఎస్, 600 మంది పీజీ విద్యార్థులకు ఆయన శిక్షణను అందించారు. సుమారు 600 మందికి పైగా రోగులకు మోకాలి చిప్ప మార్పిడి శస్త్ర చికిత్స ఉచితంగా చేశారు. అనేక క్లిష్టమైన ఆర్థోపెడిక్ సర్జరీలను కూడా తిమ్మారెడ్డి సులువుగా చేసి అనేకమంది రోగులు కోలుకునేలా చేశారు. అనేక రాష్ట్ర, జాతీయ స్థాయి సెమినార్ లలో డాక్టర్ తిమ్మారెడ్డి ప్రసంగించారు. తమ గ్రామానికి చెందిన డా. తిమ్మారెడ్డి ఆర్థోపెడిక్ సర్జన్స్ రాష్ట్ర అధ్యక్షునిగా ఎంపికవడం పట్ల జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం బిజ్జారం గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




## సమాజంలో బాలికలు ఉన్నతంగా జీవించాలి - సిఐ చంద్రశేఖర్




**మక్తల్, మేజర్ న్యూస్ :** బేటీ బచావో బేటీ పడావో పథకం అమలులో భాగంగా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ , జిల్లా యువజన మరియు క్రీడా శాఖ సహకారంతో మక్తల్ ప్రాజెక్టు పరిధిలో బడి బయటి అమ్మాయిలకు క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి సీఐ చంద్రశేఖర్ హాజరై బాలికలు ఈ సమాజంలో ఉన్నతంగా జీవించాలని బాల్య వివాహాలు నిరోధించాలని, అవకాశాలు కల్పించుకొని తమ లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. అలాగే పొక్సో చట్టం, బాల్య వివాహాల నిర్మూలన చట్టం గురించి వివరించారు.అలాగే జిల్లా యువజన మరియు క్రీడా శాఖ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, జిల్లా సంక్షేమ అధికారి ప్రత్యేక ప్రోత్సాహంతో బడి మానిన అమ్మాయిలకు ఓపెన్ స్కూల్లో అడ్మిషన్ కల్పించడమే కాకుండా వినూత్న ఆలోచనతో వారికి ఆట పోటీలు నిర్వహించాలని సూచించారు. బాలికలు తమ లక్ష్యాలను ఏర్పరచుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి అవకాశాలు కల్పించలనే ఉద్దేశ్యంతో ఈ ఆటపాటలు నిర్వహించడం జరిగిందని వెంకటేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో యస్.ఐ వై.భాగ్యలక్ష్మి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు అనిల్ గౌడ్, సీడీపీఓ సరోజిని, వార్డు కౌన్సిలర్ ప్రసన్న, టి.యు.పి. యస్ ప్రెసిడెంట్ రవీందర్,పి.ఆర్.టి.యు అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,యస్.యు.టి.ఏ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, వివిధ పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయులు విష్ణు వర్ధన్ రెడ్డి, రాజేశ్వరి, పరంజ్యోతి, రూప, అమ్రేష్, రాఘవేందర్,స్వప్న, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నారాయణపేట జిల్లాకు సాగునీరు అందించి జిల్లాను.రూపు రేఖలు మారుస్తాం.

### - సీడబ్ల్యూసీ సభ్యుడు వంశీ చందర్ రెడ్డి



**ధన్వాడ మేజర్ న్యూస్:** వచ్చే పార్లమెంట్ ఎన్నికలల్లో తనను ఆశీర్వదించి గెలిపిస్తే జిల్లా రూపురేఖలు మారుస్తానని సీడబ్ల్యూసీ సభ్యుడు చెల్లా వంశీచంధర్ రెడ్డి అన్నారు. పాలమూరు న్యాయ యాత్రలో భాగంగా నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలోని గున్ముక్ల, కంసాన్ పల్లి, గ్రామలలో ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ధన్వాడ డిగ్రీ కాలేజ్ భవనం నిర్మాణానికి , నారాయణపేట జిల్లాలో నిరుద్యోగ సమస్య ఎక్కువ గా ఉంది పారిశ్రామలు తెప్పించి అందరికీ ఉపాధి కల్పిస్తామన్నారు. గతంలో అవినీతిగా ఏర్పడి పనులలో పూర్తిగా పాలకులు నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసి కేంద్రం నుంచి నిధులు తెచ్చుకొని జిల్లాని అభివృద్ధికి తోడ్పడుతుందన్నారు. కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని చేపడతామన్నారు. అలాగే ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి మాట్లాడుతూ ధన్వాడ పెద్ద చెరువుకు కృష్ణా నుంచి నీళ్లు తెప్పించి ఆయకట్టదారులు, మత్స్య కార్మికులకు జీవనోపాధానికి , 30 పడకల ఆసుపత్రి, బీసీ కాలనీ నుంచి పెట్రోల్ బంక్ దగ్గర వరకు డివైడర్ ఏర్పాటు చేసి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. గత పాలకులు ధన్వాడ పెద్ద చెరువుకు, నారాయణపేట చెరువుకు నీళ్లు తెచ్చి సాగునీరు త్రాగునీరు అందించి పాదాలు కడుక్కుంటానని చెప్పిన మాజీ ఎమ్మెల్యే తెచ్చాడా అని ప్రశ్నించారు. ఇందులో డీసీసీ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు, గాజుల శివకుమార్, జిల్లా మహిళా అధ్యక్షురాలు ప్రసన్న రెడ్డి, నారాయణపేట మాజీమార్కెట్ చైర్మన్ అధ్యక్షుడు బండి వేణుగోపాల్, సింగల్ బిండో చైర్మన్ వెంకట్రామారెడ్డి, చిట్టెం సత్య రెడ్డి, మండల అధ్యక్షుడు నరహరి, రహిమాన్ ఖాన్, మాజీ సింగల్ బండ అధ్యక్షుడు నిరంజన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, ఆనంద్ గౌడ్, క్రాంతి, కాంగ్రెసు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లేబర్ కార్డుంటే చాలు.. 50 రకాల వైద్యపరీక్షలు

### భవన నిర్మాణ కార్మికులకు మరియు ఇతర నిర్మాణ రంగ కార్మికులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు






**ఉండవెల్లి, మానవపాడు మేజర్ న్యూస్:** లేబర్ కార్డు కలిగిన వారికి ఆదివారం కార్మిక శాఖ వారి ఆధ్వర్యంలో ఐజ కేంద్రంలోని గుంత రామయ్య గుడి దగ్గర, సి ఎస్ సి హెల్త్ కేర్ వారిచే భారతీయ మజ్దూర్ సంగ్, తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ సంఘం కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారు. వారి ఆరోగ్యంపైనా ప్రత్యేక దృష్టి సారించారు. చలికి వణుకుతూ.. వానకు తడుస్తూ.. ఎండకు ఎండుతూ.. కష్టపడుతున్న కార్మికులను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. ఇంటికి పెద్ద దిక్కు అయిన కార్మికుడు అనారోగ్యం పాలైతే ఆ కుటుంబమంతా ప్రభావితమవుతుందన్న ఉద్యేశంతో సి ఎస్ సి హెల్త్ కేర్ భారతీయ మజ్దూర్ సంగ్, సహకారంతో వైద్య శిబిరం నిర్వహిస్తున్నారు. లేబర్ కార్డు కలిగిన వారికి ఉచితంగా సంపూర్ణ ఆరోగ్య పరీక్షలు రక్తపోటు, గుండె పనితీరు, షుగర్ స్థాయి, కొలెస్ట్రాల్ సుమారుగా 50 రకాలకు పైగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగుతుందన్నారు.ఆదివారం సుమారుగా 120 పైగా కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. లేబర్ కార్డు కలిగిన కార్మికులందరూ ప్రభుత్వం చే నిర్వహిస్తున్నటువంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని డివిజనల్ మేనేజర్ వెంకటేశ్వర్లు తెలియచేశారు, ఈ కార్యక్రమంలో రమేష్ తెలంగాణ భవన నిర్మాణ సంఘము తెలంగాణ ఇంచార్జి, జిల్లా కోఆర్డినేటర్ బాల్ రాజ్,భవన నిర్మాణ కార్మికులు, ప్రభుదాస్, తిమ్మప్ప, హన్మంత్,సంజీవ్,నగరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ కు ఆత్మీయ సన్మానం



**గండీడ్ మేజర్ న్యూస్ :** ఐదేళ్ల పదవీకాలం ఫిబ్రవరి 1న పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం గ్రామస్తుల సమక్షంలో పార్టీలకతీతంగా గ్రామ సర్పంచ్ జితేందర్ రెడ్డితో పాటు ఉపసర్పంచ్,వార్డ్ మెంబర్లను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జితేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్తులు నాపై నమ్మకంతో సర్పంచిగా గెలిపించినందుకు గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేశానని గ్రామ అభివృద్ధికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఉషన్న,కిష్టయ్య, లక్ష్మీనారాయణ, నరసింహారెడ్డి, నారాయణరెడ్డి, అంజిలయ్య, వెంకట్ రాములు, ఆనందం, రామకృష్ణారెడ్డి, బసయ్య,గ్రామ పెద్దలు,యువకులు పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరం




**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్ :** హెల్ది లైఫ్ మై బర్త్ రైట్ ఎన్జీవో ఆధ్వర్యంలో గురువారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మెగా రక్తదాన శిబిరం ఎనజిక్ ఇండిపెండెంట్ డిస్ట్రిబ్యూటర్ ఆఫీస్, సిపిఐ ఆఫీస్ పక్కన ఏర్పాటు చేస్తున్నట్లు ఎనజిక్ కేన్జిన్ డిస్ట్రిబ్యూటర్ ఎండి ప్రకృద్దిన్ తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెగా రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే కూచకుల్లా రాజేష్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. ఈ మెగా రక్తదాన శిబిరాన్ని యువకులు పెద్ద ఎత్తున ఈ శిబిరంలో పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంజిక్ గ్లోబల్ లీడర్ ప్రకాష్ శాస్త్రి, మాస్టర్ మోటివేటర్ బ్రదర్ షఫీ హాజరవుతున్నట్లు తెలిపారు.

## ఫిబ్రవరి 22 నుంచి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



**గండీడ్ మేజర్ న్యూస్ :** గండీడ్ మండలం జంగం రెడ్డి పల్లి గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 22 నుంచి 26 వరకు జరగనున్నట్లు ఎండోమెంట్ అధికారి ప్రసాద్, ఆలయ పూజారి వెంకటేశ్వర చార్యులు తెలిపారు.ఆదివారం గ్రామస్తుల సమక్షంలో బ్రహ్మోత్సవాల నిర్వహణ కార్యక్రమం గురించి సమావేశం ఏర్పాటు చేశారు. ఆలయ భూముల సాగు చేసుకుంటున్న కౌలు రైతులు సకాలంలో కౌలు చెల్లించాలని, గ్రామస్తుల అందరి సహకారంతో స్వామివారి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయగలరని కోరారు.ఈ కార్యక్రమంలో ఈవో ప్రసాద్,ఆలయ పూజారి వెంకటేశ్వర చార్యులు,గ్రామ పెద్దలు తిరుపతయ్య,హనుమంతు, వెంకటేష్,పెంటయ్య,శ్రీను, కేశవులు,హనుమయ్య, లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గురుకుల ప్రతిభ కళాశాలల్లో సిఈఓ అర్హత పరీక్ష



**లింగాల,మేజర్ న్యూస్ :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల ప్రతిభ కళాశాలలో సిఈఓ 2024 - 25 సంవత్సరం ప్రవేశానికి గాను ఆదివారం లింగాలలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో నిర్వహించిన అర్హత పరీక్ష ప్రశాంతంగా ముగిసింది. వివిధ ప్రాంతాల నుండి పరీక్ష రాయడానికి వచ్చిన విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులను లింగాల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ బాలస్వామి కల్పించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రశాంతంగా పరీక్ష నిర్వహించడానికి ప్రిన్సిపాల్ బాలస్వామి తో పాటు ఎస్సై శ్రీనివాసులు చర్యలు తీసుకున్నారు. 456 మంది దరఖాస్తు చేసుకోగా 444 మంది విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.

# గావు చలో అభియాన్ ను దిగ్విజయం చేద్దాం..

## - బిజెపి జిల్లా అధ్యక్షులు రామచంద్ర రెడ్డి



గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్: గావు చలో (పల్లెకు పోదాం) అభియాన్ కార్యక్రమాన్ని ను దిగ్విజయం చేద్దాంమని బిజెపి జిల్లా అధ్యక్షులు రామచంద్ర రెడ్డి పిలుపునిచ్చారు. జోగులాంబ గద్వాల జిల్లా బీజేపీ కార్యాలయం (డీకే బంగ్లా) లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.. ఈ నెల 5 నుండి 8 వరకు జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని 592 పోలింగ్ బూతులలో ఒక్కొక్క ప్రవాసి కార్యకర్త 24 గంటల గ్రామంలో ఉండి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుతున్నాయో లేదా తెలుసుకొని ఆ యొక్క పోలింగ్ బూతులలో కమిటీలు పూర్తిగా వేయడంపై సమీక్ష చేయాలని అన్నారు. వీరిని ప్రవాసి కార్యకర్త అని అంటారు.. ప్రజల అభిప్రాయాలు కేంద్ర ప్రభుత్వ పథకాల గురుంచి వివరించాలని ఈ కార్యక్రమం నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ బూత్లలో ఉంటుందన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో 250 గ్రామాలలో ఈ కార్యక్రమం ఉంటుందని, దేశంలో 7 లక్షల గ్రామాలలో ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని అన్నారు. ప్రతి పోలింగ్ బూత్ లో 31 మందితో కమిటీ వేయాలని అన్నారు. ఈ 31 మంది గ్రామాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి పథకాలు వివరించాలని దేశం దశాబ్ద కాలంగా దేశం ఎలా ముందుకెళ్లిందని వివరించాలని అన్నారు. గ్రామాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని అన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చే దిశగా పనిచేయాలని, బిజెపి పార్టీ ప్రతి పోలింగ్ బూతులలో 51% శాతం పైగా ఓటు వచ్చే విధంగా కృషి చేయాలని, ప్రవాసి వారి కేటాయించినటువంటి గ్రామాల్లోనే బస చేయాలని, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని అదేవిధంగా గ్రామ పంచాయతీలలో , మున్సిపాలిటీలలో జరిగే అభివృద్ధి పూర్తిగా కేంద్ర ప్రభుత్వం నిధులే అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఎక్బోటే, అసెంబ్లీ కి పోటీ చేసిన అభ్యర్థి బలిగేరా శివారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు, ఓబీసీ అధ్యక్షుడు దాసు, బిజెపి సీనియర్ నాయకులు లత్తిపురం రామీ రెడ్డి ,శ్యామ్, అనిల్ ,డబ్బిలేటి నరసింహ, తదితరులు ఉన్నారు.

## క్రీడల్లో రాణిస్తే స్పోర్ట్స్ కోటలో ఉద్యోగాలు - యస్.ఐ వై.భాగ్యలక్ష్మి రెడ్డి





**మక్తల్,మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర సైకిలింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లారెడ్డి ఆదేశాల మేరకు, నారాయణపేట జిల్లా సైకిలింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 4న మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్లో 14, 17 సంవత్సరాల లోపు బాలబాలికలకు 2 కి.మీ సైకిలింగ్ పోటీలను మక్తల్ స్టేడియం గ్రౌండ్ నుండి కొత్త గార్లపల్లి వరకు పోటీలను స్థానిక యస్.ఐ వై.భాగ్యలక్ష్మిరెడ్డి హాజరై ,క్రీడాకారులను పరిచయం చేసుకొని సైక్లింగ్ పోటీలను ప్రారంభించి, ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే బంగారు భవిష్యత్తు ఉంటుందని ,స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు ,ఉన్నత చదువులకు సర్టిఫికెట్స్ ఉపయోగపడతాయని, క్రీడల వలన మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం ,సమాజంలో గౌరవం ఉంటుందని ఆయన తెలిపారు. క్రీడల కొరకు మా వంతు సహకారం అందిస్తామని ఆయన తెలిపారు .ఈ సైకిలింగ్ పోటీలను నిర్వహిస్తున్న విశ్రాంత పీఈటి బి. గోపాలము ఉద్యోగ విరమణ పొంది కూడా క్రీడలకు, క్రీడాకారుల కొరకు స్వంత ఖర్చులతో రాష్ట్ర జాతి స్థాయి క్రీడలకు పంపడం అభినందనీయమని ఆయన తెలిపారు,నిర్వాహకులను అభినందించారు. యస్.ఐ వై. భాగ్యలక్ష్మిరెడ్డిని సైక్లింగ్ అసోసియేషన్ తరపున బి.గోపాలం ఘనంగా సన్మానించి, మెమొంటోను అందజేశారు.ఈ కార్యక్రమంలో సైకిలింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు కావలి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటి బి.గోపాలం, జిల్లా డి వై ఎస్ ఓ వెంకటేష్ శెట్టి, పీఈటీలు అబ్రేష్, రాఘవేందర్, రమేష్, దామోదర్, రాకేష్ , జగదీష్ షూటింగ్ జిల్లా నలుమూలల నుండి 150 మంది బాలబాలికలు సైకిలింగ్ పో టీలలో పాల్గొన్నారు.

## మరోసారి రైతులను 60 ఏళ్ళు అంధకారంలో నిట్టడానికేనా మీ ఒప్పందాలు..!

## - వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి



**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్:** మరోసారి రైతులను 60 ఏళ్ళు అంధకారంలో నిట్టడానికేనా మీ ఒప్పందాలు.. కృష్ణా జలాలపై పూర్తి నిర్వహణకై కాంగ్రెస్ ప్రభుత్వం కేఆర్ఎంపీ బోర్డుకు అప్పగించడాన్ని తీవ్రస్థాయిలో వ్యతిరేకిస్తున్నామని వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి అన్నారు. ఆదివారం ధరూర్ మండల కేంద్రం లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో పార్టీ మండల అధ్యక్షుడు డిఆర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైస్ ఎంపీపీ పాల్గొని మాట్లాడారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసమే స్వరాష్ట్ర ఉద్యమం చేసింది.. అటువంటి ఉద్యమం ద్వారా కృష్ణా జలాలపై స్వయం నిర్ణయాలు తీసుకొనే హక్కు టిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమే ఇచ్చిందన్నారు. అటువంటి విధానానికి స్వస్తి పలికి మళ్లీ కృష్ణా నదిపై కేంద్ర పెత్తనం ను పెంచి తర్వాత మన నీటి వాటాలను తగ్గించడానికి బోర్డు ఒప్పందం జరుగుతుందన్నారు. మా నాయకునికి అవగాహన రాహిత్యం లేదంటున్నారు.. మీకు ఉన్న అవగాహనతోనే నేడు నెట్టెంపాడు ప్రాజెక్టు లీకేజీలు రెండు టీఎంసీల కష్టాలు రెండు పంటలకు నీరు అందించలేని తిప్పలు.. నోరు ఉంది కదా అని మీ ఇష్టం వచ్చినట్టు మాట్లాడితే ఇక్కడ ఎవ్వరు ఊరుకోరన్నారు. మీ విధానాలతో 60 సంవత్సరాలు గోసపడ్డాం.. త్రాగునీటికి నోచుకోలేదు సాగునీటికి నోచుకోలేదన్నారు. కరెంటులో మూడు గంటలు కూడా సక్కగా లేని పరిస్థితి మీ పరిపాలనలో ఉందని, అటువంటి అఘోరమైనటువంటి విధానాలను మార్చి ప్రణాళిక బద్ధమైనటువంటి సాగునీటి విధానాలతో తెలంగాణ రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసిన ఘనత కేసీఆర్ దే అన్నారు. గద్వాల ప్రాంతంలో 1.36 లక్షల ఎకరాలకు నెట్టేంపాడు ద్వారా నీళ్లు అందించిన ఘనత మా నాయకుడు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి దే.. అలాంటి నాయకుని అవగాహన లేదంటావా.. మీరేదో మాట్లాడాలనుకొని అవగాహన రాహిత్యం లేకుండా మాట్లాడితే మరొకసారి రైతు ఉద్యమం తప్పదు మీ పార్టీకి అని హెచ్చరించారు. మీ కాంగ్రెస్ వాళ్ళకి అవగాహన ఉందా 24 గంటల కరెంటు ఇస్తానంటే పార్టీకి రాజీనామా చేస్తాం.. చేసి టిఆర్ఎస్ లో కలుస్తానని చెప్పిన మీ జానారెడ్డికి గుర్తుకు తెచ్చుకోండి అన్నారు. ఏది ఏమైనా స్వరాష్ట్ర ప్రయోజనాలను సాగు రైతుల బ్రతుకులను దృష్టిలో ఉంచుకొని కేఆర్ఎంబి బోర్డుకు మీరు ఇస్తున్న సంపూర్ణ హక్కులను వెనక్కి తీసుకోకపోతే మరో పోరాటానికి సిద్ధం అవుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు డి ఆర్ విజయ్ కుమార్, మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డి, ధరూర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు సర్వారెడ్డి, డి వై రామన్న, టిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు చిట్టెం పురుషోత్తం రెడ్డి, యూత్ ప్రధాన కార్యదర్శి సంజీవ్ స్మాట్, రాముడు, నాయకులు సత్తన్న, శ్రీనివాసులు, రాముడు, లాజర్, నర్సింలు, దేవన్న తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
5 ఫిబ్రవరి 2024

## ఫిబ్రవరి 6 న పియులో ఉద్యోగ మేళా

**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** శ్రీ చైతన్య సంస్థ తమ పాఠశాలల్లో బోధించేందుకు ఉపాధ్యాయ పోస్టుల కోసం క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు ఆదివారం ఓ పత్రికా ప్రకటనలో డాక్టర్ ఎన్ చంద్ర కిరణ్ ప్రిన్సిపాల్, డాక్టర్ ఎస్ ఎన్ అర్జున్ కుమార్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ తెలిపారు. పేర్కొన్న పోస్టులకు అర్హత ఏదైనా పిజి (పూర్తి లేదా రెండవ సంవత్సరం చదువుతున్నది) లేదా బి ఎడ్.(పూర్తయింది). ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా, హైదరాబాద్ మరియు తెలంగాణ రాష్ట్రం అంతటా పాఠశాలలకు ఖాళీలు ఉన్నాయని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులందరూ 6న ఉదయం 10:00 గంటల నుండి ఆడిటోరియం, అకడమిక్ బ్లాక్, పాలమూరు విశ్వవిద్యాలయంలో క్యాంపస్ ప్లేస్‌మెంట్ డ్రైవ్‌కు హాజరుకావచ్చు . రెజ్యూమ్ సెట్ మరియు రెండు పాస్‌పోర్ట్ ఫోటోలతో హాజరవ్వాలి. మరిన్ని వివరాల కోసం డాక్టర్ ఎస్ ఎన్ అర్జున్ కుమార్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ 9849445877ను సంప్రదించవచ్చు.

## శ్రీ జ్ఞానామృత కళా నాట్యమండలి మండల అధ్యక్షులుగా కే శంకరయ్య



**కోయిలకొండ మేజర్ న్యూస్ :** శ్రీ జ్ఞానామృత కళానాట్యమండలి అధ్యక్షులుగా శంకరయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ జ్ఞానామృత కళానాట్యమండలి నూతన అధ్యక్షులు శంకరయ్య మాట్లాడుతూ, మండలంలో కళాకారులను చైతన్య పరచడానికి తమ వంతు కృషి చేస్తానని ఆయన ఆయన హామీ ఇచ్చారు. గ్రామ గ్రామాలలో కళాకారులతో ప్రజలకు వివిధ నాగరికా కథ లపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. అదేవిధంగా గౌరవ అధ్యక్షులుగా హుసేదయ్య టీచర్, ఉపాధ్యక్షులుగా నీలా రెడ్డి, కార్యదర్శులు తిరుమలయ్య, ప్రధాన కార్యదర్శులు రఘుపతి, బాలయ్య, కోశాధికారి రాములు సలహా దారులు గోవర్ధన్ ,రఘునాథ్ రెడ్డి, శివకుమార్, పెద్దింటి రాజులను కళాకారులందరూ కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.

## పాలమూరు న్యాయ యాత్ర ను జయప్రదం చేద్దాం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు

**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండలంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ సి డబ్ల్యూ సి సభ్యులు,మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి చేపట్టబోయే పాలమూరు న్యాయ యాత్ర విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ సింగిల్ విండో చైర్మన్ ఇదప్ప ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు శరణ్ నాయక్ మైనార్టీ కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు ఖాజా మండల అధ్యక్షులు బాల్ రెడ్డి తెలిపారు సోమవారం ఉదయం 6 గంటలకు క్యాతన్ పల్లి వీరభద్రేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,న్యాయ యాత్ర ప్రారంభమవుతుందని పాలమూరు అభివృద్ధియే ధ్యేయంగ యాత్రలో నారాయణపేట నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీమతి డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి, మాజీ డిసిసి అధ్యక్షులు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కంభం శివకుమార్ రెడ్డి లు పాల్గొంటారని వారు తెలిపారు.ఈ పాదయాత్ర క్యాతన్ పల్లి, బాపన్ పల్లి,దామరగిద్ద మండలం కేంద్రం వరకు చేరుకొని,మండల కేంద్రంలో యాత్ర సభ నిర్వహించడం జరుగుతుందన్నారు.కావున మన మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ సకాలంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయగలరని కోరరు.

## జీడిపల్లి జాతరకు డిఎస్పిని ఆహ్వానించిన కాంగ్రెస్ నాయకులు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జీడిపల్లి గ్రామంలో ఈనెల ఆరవ తేదీన జరిగే హజరత్ కాజా బందే నవాజ్ జాతర సందర్భంగా ఆదివారం జీడిపల్లి కాంగ్రెస్ నాయకులు డి.ఎస్.పి పార్థసారథిని, ఎస్సై మాధవ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి జాతర ఆహ్వాన పత్రికను అందజేశారు, ఈ కార్యక్రమంలో జీడిపల్లి గ్రామ మాజీ వార్డు సభ్యులు కుంబర్తి రామకృష్ణ ముదిరాజ్, జీడిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే, ఆంజనేయులు, కాంగ్రెస్ నాయకులు హసేన్, పి, రమేష్ గౌడ్, కే, యాదిరెడ్డి, జగదీశ్వర్ తదితరులు ఉన్నారు.

## అభయ ప్రదాత ఊర్కొండపేట అంజన్న ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు







**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** భక్తులకు అభయప్రదాతగా కోరిన వారికి కోరికలు తీర్చే మహిమాస్వరూపిగా నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి డివిజన్ పరిధిలోని ఊర్కొండ మండలం ఊర్కొండపేట అంజన్న ప్రతి నిత్యం భక్తులతో విశేష పూజలు అందుకుంటున్నారు. ప్రతి మంగళ, శనివారాలలో వారి ఆలయంలో భక్త జనంతో పోటెత్తుతుంది. అభయ ప్రదాత దేవాలయ సముదాయమంటే పావన భూమిగా పేరెన్నికగన్న ప్రాంతం నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలం ఊర్కొండపేటలో వెలసిన అభయంజనేయ స్వామి దేవాలయం అతి పూరతనమైనది. ఇక్కడ ప్రతి నిత్యం స్వామి వారికి తైలాభిషేకం. పంచామృతాభిషేకం, అర్చనలు, తీర్థ ప్రసాదాలు ప్రతి నిత్యం ఉంటాయి. ఇక్కడ సంతానం లేనివారికి సంతానం వ్యాపార ఉద్యోగ అభివృద్ధి కోరికలకు నిలయం. ఇక్కడ రోగ పీడిత దీప జనావలికి ఉపశమనం కలిగించు పవిత్ర దేవాలయంగా ప్రసిద్ధి చెంది నిత్యం అర్చనలతో విరసిల్లుతుంది. కల్వకుర్తి నుండి మహబూబనగర్ వెళ్లే ప్రధాన రహదారిలో సుమారు 3 కిలో మీటరు దూరం నందు ఈ ఆలయం వెలసింది. **ఆలయ చరిత్ర :** ఈ పవిత్ర ఆలయమునకు మహోత్తరమైన చరిత్రాత్మక ప్రాశస్తము కలిగి వున్నట్లు కొన్ని చారిత్రత్మక ఆధారములు తెలియుచున్నవి. ఆలయం ఈరువైపుల రెండు కొండలు కలవు. అవి చాల ఎత్తుగా ఉండుటచే వాటిని ఊరుకొండలుగా అనగా పెద్ద కొండలు అని పిలుచుచుండిరి. ఈ కొండల సమీపంలో వెలసిన గ్రామం ఊర్కొండపేట పిలువబడుచున్నది. ఊర్కొండపేట గ్రామం గత కాలంలో సిరిసంపదలతో తులతూగినట్లుగానే కాకుండ గొప్ప వ్యాపార కేంద్రంగా విరసిల్లి సట్లు కర్న కర్చిగా ఇక్కడి ప్రజలు చెప్పుకుందురు. గత వైభవ చిహ్నములు ఎన్నో పలకరించిన మౌన సాక్షిగా గ్రహంతర్భాగమునందు కనబడుచుండును. ఈ గ్రామమునకు శిరో భూషణములే ప్రకాశించు దేవాలయమునకు చరిత్రాత్మక కథాంశం ఈ విదంగా కలదు. భోజరాయలు శివోపాసకులు కాబట్టి గట్టిప్పలపల్లిలో కాళికాదేవితోపాటు పంచలింగాలను ప్రతిష్టించిరి. వీరి మధ్య సంప్రదాయకులు ఆగ్రామమునందు అంజనేయస్వామి ప్రతిమను ప్రతిష్టింపదలచి తగిన శిలకై వెదుకుచు వచ్చి ఇక్కడ ఊర్కొండపేటపై శిలను కనుగొని ప్రతిమను మంచి ముహూర్తమున తీసుకొని వెళ్తుండగా ఇక్కడ బండి విరుసు విరగడమే కాకుండా స్వామి వారిని ఎంత మంది వచ్చి లేపిన స్వామి వారు లేవలేదు. వారు రాత్రి అక్కడే బస చేశారు. రాత్రి శిల్పికి వచ్చిన కళలో స్వామి వారు ఇక్కడే వెలుస్తారని చెప్పడం జరిగింది. అందుకని ఊర్కొండపేట గ్రామ ప్రజలందరు స్వామి వారికి దేవాలయం ఏర్పాటు చేసి స్వామి వారిని ప్రతిష్టించడం జరిగింది. స్వామి వారి ప్రతిమామూర్తి ఆరు అడుగులు కలిగి కళకా వర్చస్సులతో ప్రకాశించుచుండెను. మరెక్కడ లేని విధంగా అంజనేయ స్వామికి సిందూరం లేపనము లేదు, ఎత్తైన గర్భ గుడి కలిగి విశాలమైన ప్రాకారముతో సత్రములతో చూపరులకు ఆలయ సముదాయము రాజ దర్బార్ సరే కనబడుచుండును. ఈ స్వామి వారికి ప్రతి సంవత్సరం పుష్య బహుళ అమావాస్య తిథులయందు ఘనంగా ఉత్సవాలు జరుగును. ఇక్కడ ఉత్సవ సందర్భంగా ఇక్కడ ప్రాంతమే కాకుండా దూర ప్రాంతాల నుండి కుడా బండ్లు వచ్చి తిరుగును, కోండపై గుండం కలదు.

## దక్షిణ తెలంగాణ ప్రజల హక్కులు కాపాడేది ఇలాగేనా ? ఈ యాత్ర ద్వారా ఒరిగేది ఏమిలేదు

### న్యాయ యాత్ర చేస్తున్న వంశీ చంద్ రెడ్డి సమాధానం చెప్పాలి. సామాజిక కార్యకర్త గవినోల్ల శ్రీనివాస్



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** కృష్ణా నది పైన ఉన్నట్టు వంటి నీటి ప్రాజెక్ట్ లను కేంద్రానికి అప్పగించినట్టు వార్తలు వస్తున్నాయి ఈ విషయం లో ప్రభుత్వం ఒకమాట, అధికారులు ఒకమాట చెప్తూ గందరగోళం సృష్టితున్నారు కాబట్టి కృష్ణా నది పైన ఉన్న ప్రాజెక్ట్ లను కేంద్రనికి అప్పగిస్తున్నారా లేదా అనేది స్పష్టం చేయాలని సామాజిక కార్యకర్త గవినోళ్ల శ్రీనివాస్ ప్రశ్నించారు, పాలమూరు జిల్లా లో న్యాయ యాత్ర చేపడుతున్న వంశీ చంద్ రెడ్డి ఈ విషయం లో ప్రజల కు స్పష్టత యివ్వాలి అయన అన్నారు ఎందుకంటె కృష్ణా నది మీద ఉన్న ప్రాజెక్ట్ లను కేంద్రానికి అప్పగిస్తే మనకు నీళ్లుఅవసరంఅయినప్పుడు తూములు తెరువనీకే తాళం కోసం ఢిల్లీ కి పోవాల్సి ఉంటదన్నారు ఇదా కాంగ్రెస్ పార్టీ దక్షిణ తెలంగాణ రైతులకు ఇస్తున్న గౌరవం, కృష్ణా నది పైన ఉన్న మొత్తం ప్రాజెక్ట్ లను కేంద్రానికి అప్పగిస్తే తెలంగాణ రైతంగానికి తీవ్ర నష్టం జరుగుతుందన్నరు ముఖ్యం గా హైదరాబాద్ నగరం కి త్రాగున్నీరు యిబ్బంది అయితది, ఆంధ్రప్రదేశ్ అక్రమంగా నీటిని తరలించడం జరిగితే బాధ్యత ఎవరిది, నీటి పంపిణి జరగకుండా కేంద్రానికి కృష్ణా ప్రాజెక్ట్ లు అప్పగించడం అంటే దక్షిణ తెలంగాణ రైతుల, ప్రజల హక్కులు కలరాయడమే అని కృష్ణా జలల పైన పోరాటం చేస్తున్న సామజిక కార్యకర్త గవినో ళ్ల శ్రీనివాస్ ప్రశ్నించినారు.

## భవన నిర్మాణ కార్మికులకు ఇతర నిర్మాణ రంగ కార్మికులకు ఉచిత ఆరోగ్య పరీక్షలు






**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ కేంద్రంలో ఎస్సీ కాలనీ లో లేబర్ కార్డు కలిగిన వారికి ఆదివారం కార్మిక శాఖ వారి ఆధ్వర్యంలో స్థానిక గుంత రామయ్య గుడి దగ్గర, సి ఎస్ సి హెల్త్ కేర్ వారిచే భారతీయ మజ్దూర్ సంగ్, తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ సంఘం సహకారంతో నిర్వహించినటువంటి వైద్య శిబిరం నందు లేబర్ కార్డు కలిగిన వారికి ఉచితంగా సంపూర్ణ ఆరోగ్య పరీక్షలు రక్తపోటు, గుండె పనితీరు, షుగర్ స్థాయి, కొలెస్ట్రాల్ సుమారుగా 50 రకాలకు పైగా ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది, ఆదివారం సుమారుగా 120 పైగా కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది, లేబర్ కార్డు కలిగిన కార్మికులందరూ ప్రభుత్వం చే నిర్వహిస్తున్నటువంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని డివిజనల్ మేనేజర్ వెంకటేశ్వర్లు తెలియచేశారు, ఈ కార్యక్రమంలో రమేష్ తెలంగాణ భవన నిర్మాణ సంఘము తెలంగాణ ఇంచార్జి, జిల్లా కోఆర్డినేటర్ బాల్ రాజ్,భవన నిర్మాణ కార్మికులు, ప్రబుదాస్, తిమ్మప్ప, హన్మంత్,సంజీవ్,నగరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె గోడ పత్రిక విడుదల




**పాలమూరు మేజర్ న్యూస్ :** కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 16 న చేపట్టనున్న సమ్మె గోడ పత్రిక ను ఆదివారం సీఐటీయూ జిల్లా కార్యాలయం లో విడుదల చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్పోరేట్ మతతత్వ విధానాలను ప్రతిఘటించాలని, మోడీ వైఫల్యాలపై చార్జి సీటు ప్రకటించాలని జరగ బోతున్న సమ్మె లో కార్మికులు పాల్గొని విజవంతం చేయాలన్నారు. కేంద్ర కార్మిక సంఘాలు సిఐటియు, ఐ ఎన్ టి యు సి, ఏ ఐ టి యు సి, ఐ ఎఫ్ టి యు, హెచ్ ఎం ఎస్, బీ ఆర్ టీ యూ , టిఎన్టియుసి, టిఎన్టియుసి, ఏఐ డిఈ ఎఫ్, బ్యాంకు, ఇన్సూరెన్స్ సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్ కే యం) తదితర కార్మిక సంఘాలు పాల్గొంటున్నాయన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి బి చంద్రకాంత్, పట్టణ నాయకులు రాజ్ కుమార్, భరత్ ,బుర్రి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ నాయకుడు రాజుల ఆశిరెడ్డి జన్మదిన వేడుకలు



**మక్తల్,మేజర్ న్యూస్:** మక్తల్ మండల కేంద్రంలో బి ఆర్ యస్ పార్టీ నాయకులు రాజుల ఆశిరెడ్డి జన్మదిన వేడుకలు వారి స్వగృహంలో ఘనంగా జరిగాయి ఈ జన్మ దిన వేడుకలకు వివిధ మండలాల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హాజరై శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా పలువురు బి ఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతూ... రాజుల ఆశి రెడ్డి బడుగు బలహీన వర్గాల పేద ప్రజల పెన్నిధి అని ప్రజలకు ఏ ఆపద వచ్చినా ముందుండి సమస్యకు పరిష్కారం చూపే వ్యక్తి అని అలాంటి వ్యక్తి మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మక్తల్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మహిపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, మాగనూరు మండల అధ్యక్షులు ఎల్లారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పసుల విష్ణువర్ధన్ రెడ్డి, యన్.బి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## చక్రాపూర్ లో కాంగ్రెస్ పార్టీ గ్రామ బూత్ కమిట్ ఎన్నిక



**మూసాపేట మేజర్ న్యూస్ :** మండలంలోని చక్రాపూర్ గ్రామంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు శెట్టి చంద్రశేఖర్ మండల యూత్ అధ్యక్షులు సూది రెడ్డి లక్ష్మీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో చక్రాపూర్ గ్రామ బూత్ యూత్ కమిటిలు ఏర్పటు చెయ్యడం జరిగింది. 66వ బూత్ యూత్ అధ్యక్షులు తుప్పలి రాజు, 67వ బూతు యూత్ అధ్యక్షులు హేమ నాయక్ ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ , ఉప్పరి నర్సింహులు,జీ ఆంజనేయులు,మీసాల పెద్ద బుచన్న, ఎల్లపు చంద్రయ్య, ఇ తిరుపతి,ఏలపు తిరుపతి, భగవంతు, ఉప్పారి చిన్న మలేష్, ఉప్పరీరమేష్,కురుమూర్తి, యూత్ అధ్యక్షులు జీ బ్రహ్మయ్య, బూత్ కమిటీ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

### చర్చి పై కప్పుకు రూ 20,000 విరాళం అందించిన జడ్పిటిసి



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని బుక్కాపురం గ్రామంలో చర్చి పైకప్పు నిర్మాణానికి అల్లంపూర్ జడ్పిటిసి శంషాద్ ఇస్మాయిల్ ఆదివారం రోజు 20వేల రూపాయలను పాస్టర్ నహీమి యాకు అందజేశారు. బుక్కాపురం గ్రామంలో చర్చి నిర్మాణం పనులు పూర్తి కాకపోవడంతో ఆ గ్రామానికి చెందిన గ్రామస్తులు జెడ్పిటిసి శంషాద్ ఇస్మాయిల్ చర్చి పై కప్పు కొరకు విరాళం అడగగా వెంటనే స్పందించిన జడ్పిటిసి రూ 20 వేల రూపాయల నగదును జడ్పిటిసి నివాసంలో పాస్టర్ కు ,గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా పాస్టర్ గ్రామస్తులు జెడ్పిటిసి శంషాద్ ఇస్మాయిల్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుక్కాపురం గ్రామస్తులు ఆంజనేయులు భాస్కర్ పాస్టర్ నహి మియా తదితరులు ఉన్నారు.

## వంశీ చందర్ పాదయాత్రలో పాల్గొన్న దామరగిద్ద మండల నాయకులు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ పార్లమెంటు అభ్యర్థి వంశీ చందర్ రెడ్డి న్యాయ యాత్రలో భాగంగా ఆదివారం దన్వడ మండలంలో నిర్వహించిన యాత్రలో నారాయణ పెట్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసు సింగిల్ విండో చైర్మన్ ఇదప్ప ,ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు శరణ్ నాయక్ మండల యువనాయకులు లక్ష్మణ్ బసుదే పార్టీ నాయకులు పెద్దమొత్తంలో పాల్గొన్నారు.

## కాలనీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి





**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని 8వ వార్డు, 9వ వార్డులో గల బుడగజంగాలు, బుడుబుక్కలు, మొండి వాళ్లు,నివసించే కాలనీల అభివృద్ధి కోసం తాను ప్రత్యేక దృష్టి సారించి అన్ని రకాల మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన వారి ఆవాసప్రాంతంలో పర్యటించారు. అక్కడ కనీస మౌలిక వసతులు కూడా లేని వారి జీవన విధానాన్ని చూసిన ఎమ్మెల్యే చలించి పోయారు.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఇంతటి దుర్భర పరిస్థితుల్లో జీవిస్తున్న వీరి జీవన స్థితిగతులను పట్టించుకోకుండా గాలికి వదిలేయడం వారి నిర్లక్ష్య పాలనకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. కాలనీవాసులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంతో పాటు కాలనీలలో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేసేందుకు తక్షణ చర్యలు చేపడతామని ఆయన వారికి హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో వనపర్తి మాజీ జడ్పిటిసి సభ్యులు గొల్ల వెంకటయ్య, పట్టణ అధ్యక్షులు చీర్లచందర్, కౌన్సిలర్లు విభూది నారాయణ, చీర్ల సత్యం సాగర్, నాయకులు చీర్ల జనార్ధన్, శివకుమార్, రాములు, అంజి, సత్యం, వాల్యానాయక్, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కరాటే ఆత్మరక్షణ, మానసిక దృఢత్వానికి అవసరం

### - మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** కరాటే ఆత్మరక్షణ, మానసిక దృఢత్వానికి అవసరమని మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ పేర్కొన్నారు. చంద్రశేఖర్ మెమోరియల్ రాష్ట్రస్థాయి కరాటే పోటీలు మాస్టర్ విజయ్ ఆధ్వర్యములో అక్షర కాన్సెప్ట్ స్కూల్ నిర్వహించారు.రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 400మంది ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీలో పాల్గొన్న విజేతలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న బి.అర్. యస్ మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ మెడల్స్ బహూకరించారు.ఈ సందర్బంగా అశోక్ మాట్లాడుతూ.... చాలా ఏండ్లుగా కరాటే అభివృద్ధి కోసం విద్యార్థుల శిక్షణ కోసం విజయ్ కృషి చేస్తున్నారని అభినందించారు. చదువుతో పాటు విద్యార్థులు కరాటేలో శిక్షణ తీసుకోవడం వల్ల ఆత్మస్థైర్యం పెరుగుతుందని, మానసిక దృఢత్వంతో పాటు ఆత్మరక్షణ కూడా కరాటే ఉపయోగపడుతుందని అన్నారు. భావనసాయి బ్లాక్ బెల్ట్ స్పోరింగ్లో బంగారు పతకంతో పాటు గ్రాండ్ ఛాంపియన్ షిప్ పొందింది. బ్లాక్ బెల్ట్ కటాఫ్ లో పరుశురాం ఛాంపియన్ షిప్ పొందాడు. ఈ కార్యక్రమంలో అనుజ్ఞా రెడ్డి,అక్షర స్కూల్ కరస్పాండెంట్ రాజవర్దన్ రెడ్డి,మాస్టర్స్ చెన్నయ్య,గోపాల్, పరమేష్,పెబ్బేర్ అంజి,పి.ఈ.టి లక్ష్మి పాల్గొన్నారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు సి.విజయకుమార్ ను నందిమల్ల అశోక్ సన్మానించారు.

## కేంద్ర బడ్జెట్ ప్రజలను మోసం చేసేదిగా ఉంది

### - టీపీసీసీ అదికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి




**మహబూబ్ నగర్ అర్బన్ మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓటాన్ అకౌంట్ బడ్జెట్ పూర్తిగా ప్రజలను మోసం చేసేవిధంగా ఉందని టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి విమర్శించారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర బడ్జెట్ లో శ్రీరామందిరం నిర్మాణం గురించి ప్రస్తావించడం సరికాదన్నారు. రాంమందిరం ఒక ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మాణం జరిగిందని, దానిని ఆర్థికమంత్రి ప్రసంగంలో రావడం తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. బడ్జెట్ లో 13 శాతం ఆర్థికపరమైన అభివృద్ధి పెరిగితే 42 శాతానికి వ్యయానికి తగ్గిందన్నారు. పెరిగిన ఆదాయాన్ని కార్పొరేట్లకు వెళ్లిందని, ప్రజలకు ఎలాంటి ప్రయోజనం కలగలేదని ఆరోపించారు. అప్పర్ బద్ర ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇచ్చి, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా ప్రస్తావన లేదన్నారు. జిల్లా బీజేపీ నాయకులు దీనిపై ప్రజలకు ఏం సమాధానం చెబుతారని డిమాండ్ చేశారు. బడ్జెట్లో ఎన్ఆర్జీఎస్ కు నిధులు తక్కువ చేశారని అన్నారు. 2018-22 వరకు నాలుగు ఆర్థిక సంవత్సరాల్లో వ్యవసాయ రంగానికి కేటాయించిన నిధులు రూ. లక్షా 5వల రూ- 314 కోట్లను ఖర్చు పెట్టకుండా సరేందర్ చేసిన అసమర్థ ప్రభుత్వమని ఆరోపించారు. సమావేశంలో జిల్లా మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలి



**ఇటిక్యాల మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా కోదండపురం గ్రామంలో ఆదివారం బిజెపి నాయకుల సమావేశం నిర్వహించారు. పల్లెకు పోదాంఅభియాన్ కార్యక్రమం లో భాగంగ జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని 592 పోలింగ్ బూతులలో ఒక్కొక్క ప్రవాసి కార్యకర్త 24 గంటల గ్రామంలో ఉండి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుతున్నాయో లేదా తెలుసుకొని ఆ యొక్క పోలింగ్ బూతులలో కమిటీలు పూర్తిగా వేయడం మరియు అని పన్నా ప్రముఖులు నియమించారా లేదా అని ఆ 24 గంటలు సమీక్ష చేయాలని అన్నారు.. వీరిని ప్రవాసి కార్యకర్త అని అంటారు.. ప్రజల అభిప్రాయాలు కేంద్ర ప్రభుత్వ పథకాల గురుంచి వివరించాలని ఈ కార్యక్రమం నియోజకవర్గం అన్ని పోలింగ్ బూత్లలో ఉంటుందని ఇటిక్యాల మండలం 29 గ్రామాలలో ఈ కార్యక్రమం ఉంటుందని, దేశంలో 7 లక్షల గ్రామలల్లో ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని అన్నారు. ప్రతి పోలింగ్ బూత్ లో 31 మందితో కమిటీ వేయాలని అన్నారు.ఈ 31 మంది గ్రామాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి పథకాలు వివరించాలని దేశం 9 1/2 సంవత్సరాల ఎలా ముందుకెళ్లిందని వివరించాలని అన్నారు.. గ్రామాలలో ఉన్న సమస్యలను పరిష్కరించాలని అన్నారు.. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చే దిశగా పనిచేయాలని బిజెపి పార్టీ ప్రతి పోలింగ్ బూతులలో 51% శాతం పైగా ఓటు వచ్చే విధంగా కృషి చేయాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప అధ్యక్షులు కేకేరెడ్డి మండల అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి కార్యదర్శి జనర్దన్ రెడ్డీ రాజు శివరాం రెడ్డి పాల్గొన్నారు.

## జిల్లా ఆస్పత్రి లో వరల్డ్ క్యాన్సర్ డే




**గద్వాల ప్రతినిధి, మేజర్ న్యూస్ :** గద్వాల జిల్లా ఆస్పత్రి లోని పాలియేటివ్ కేర్ లో ఆదివారం వరల్డ్ క్యాన్సర్ డే సందర్భంగా కేక్ కట్ చేసి సిబ్బందికి, పేషెంట్లకు ఇవ్వడం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి రాజు మాట్లాడుతూ పల్లెటూరికి సిబ్బంది క్యాన్సర్ పేషెంట్లకు, బెడ్ రీడన్ వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారి ఇండ్లకు వెళ్లి అవసరమైన వారికి జిల్లా ఆసుపత్రి పాలియేటివ్ కేర్ నందు అడ్మిట్ చేసి చికిత్స అందించాలని, అవసరమైన వారిని ఎంఎన్జే క్యాన్సర్ ఆసుపత్రి హైదరాబాద్కు పంపాలని సిబ్బందికి తెలిపారు. వ్యాధిని తొలి దశలని క్యాన్సర్ వ్యాధిని గుర్తించినచో వారిని ప్రాణాపాయం నుండి కాపాడవచ్చునని మూడవ స్టేజి నాలుగవ స్టేజిలో వచ్చిన వారికి వైద్యం చాలా కష్టతరం అని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ శ్యాంసుందర్, పాలియేటివ్ సిబ్బంది రూతు నీలమ్మ పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
సోమవారం
5 ఫిబ్రవరి 2024

## 20 మంది లబ్ధి దారులకు కళ్యాణ లక్ష్మి మంజూరు

### నేడు అచ్చంపేట డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా భవన్ లో ఎమ్మెల్యేచే చెక్కుల పంపిణీ - తాహసీల్దార్,ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ఉమ



**లింగాల, మేజర్ న్యూస్:** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకంలో భాగంగా మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన 20 మంది లబ్ధి దారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీకి అందుబాటులో ఉన్నాయని మండల తహసీల్దార్, ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ఉమ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు అచ్చంపేటలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా భవన్( ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో) మధ్యాహ్నం 2 గంటలకు జరిగే కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణి చేస్తునట్లు వెల్లడించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు వివరాలను తెలిపారు. కేతావత్ పల్లవి (ఎం సి తండా), ఇస్లావత్ సుజాత, ఒగ్గు ప్రమీల (మగ్దూం పూర్),కె. సరస్వతీ, మూడావత్ మల్లిక, ఎస్.సరోజ, పల్లె నీరజ (లింగాల), లవుడ్యా సునీత, నేనవత్ శిరీష ,జర్పుల మౌనిక (అప్పాయి పల్లి), ఎస్ రాజేశ్వరీ ,కత్రాజు అనిత ,పూజ (శాయిన్ పేట), మూడావత్ సంధ్య,నేనావత్ జయశ్రీ (పద్మన్న పల్లి), కాత్రావత్ మంజుల ( జిలుగు పల్లి తండా), జి స్వాతి (రాంపూర్), జీ హరిత (కోమటి కుంట), బక్కిల్ల మమత (అంబటీ పల్లి), వి సుజన (దారారం) ఒక్కరికీ ఒక లక్ష నూట పదహరు రూపాయిల చోపున్న చెక్కులు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. కళ్యాణ లక్ష్మి చెక్కులు మంజూరైన లబ్ధిదారులందరు కూడా నేడు అచ్చంపేట యందుగల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా భవన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి వచ్చి చెక్కులను తీసుకోవాల్సిందిగా ప్రకటనలో కోరారు.

## గ్రామీణ బందును జయప్రదం చేయండి

### - జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పరమేశ్వర చారి



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** ఈనెల 16న జరిగే గ్రామీణ బందును జయప్రదం చేయాలని వనపర్తి జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పరమేశ్వర చారి పిలుపునిచ్చారు. ఆదివారం రాజనగరం వడ్డె గెరిలో ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేస్తూ కేంద్ర బిజెపి ప్రభుత్వం రైతు , కార్మిక , ప్రజా, వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ బందును జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రైతులకు స్వామినాథన్ కమిటీ సిఫార్సు ప్రకారం రైతులు పెట్టిన పెట్టుబడికి అదనంగా 50% కలిపి మద్దతు ధర గ్యారెంటీ చట్టం అమలు చేయాలి కానీ కేంద్ర బీజేపీ ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన చట్టాలను వెనక్కి తీసుకోవాలని సుమారు 14 నెలలపాటు ఎండనక వాననక చలికి వణుకుతూ సుమారు 670 మంది రైతులు చనిపోయిన రైతులకు నష్టం కలిగించే చట్టాలను వెనక్కి తీసుకునే వరకు వెనక్కి తగ్గేది లేదని రైతులు నిరసన చేస్తున్న క్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతులకు నష్టం కలిగించే చట్టాలను వెనక్కి తీసుకుంటామని మాట ఇచ్చారని, కానీ నేటి వరకు అమలు చేయలేదని, ఇప్పటికైనా తక్షణమే మూడు నల్ల చట్టాలను వెనక్కి తీసుకుంటున్నట్టు పార్లమెంట్లో ప్రకటన చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ సంస్థల్లో ఖాళీలన్నీ భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నిత్యవసర వస్తువుల ధరలను అరికట్టాలని, నిత్యావసరాలపై జీఎస్టీ ని ఉపసంహరించాలని, పెట్రోల్ డీజిల్ కిరోసిన్ వంట గ్యాసులపై కేంద్రం ఎక్సైజ్ సుంకం తగ్గించాలని, ఇల్లు లేని వారందరికీ గృహ వసతి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరి, రాములు, బాలయ్య, సాలమ్మ, లలిత, బాలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద బ్రాహ్మణులకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తాం

### - ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి





**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** బ్రాహ్మణుల లోను నిరుపేదలుగా ఉన్న వారికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయడంతో పాటు, వారికి ఇందిరమ్మ గృహాలను సైతం అందిస్తామని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హామీ ఇచ్చారు. రానున్న క్రోధి నామ సంవత్సర పంచాంగాన్ని ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆవిష్కరించారు. శైవ జంగమ అర్చక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని ఎంవైఎస్ బంక్వెట్ హాల్లో నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... వీరశైవ జంగమార్చక సంఘా భవన నిర్మాణానికి వనపర్తి పట్టణ శివారులో స్థలం కేటాయిస్తామని ఆయన హామీ ఇచ్చారు . కాంగ్రెస్ ప్రభుత్వం ఆలయాల్లో ధూపదీప నైవేద్యాల కోసం ప్రత్యేక నిధిని కేటాయించిన మొట్టమొదటి ప్రభుత్వమని ఎన్నికల హామీలో సైతం అర్చన అర్చకులకు 12 వేల పారితోషికాన్ని అందిస్తామని ప్రకటించిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బ్రహ్మశ్రీ నందు మఠం శశిభూషణ సిద్ధాంతి ఉమ్మడి జిల్లా వీరశైవ అర్చక సంఘం అధ్యక్షులు శివశ్రీ, కన్మనూర్ సురేష్ శాస్త్రి కోటీశ్వర శాస్త్రి, నటరాజ్ శాస్త్రి ,ప్రకాష్ శాస్త్రీ తో పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు జిల్లాలకు చెందిన అర్చకులు ఉమ్మడి పాలమూరు జిల్లా పరిధిలోని అర్చకులు, నాయకులు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, కౌన్సిలర్లు విభూది నారాయణ చీర్ల సత్యం, మాజీ జెడ్పిటిసి సభ్యులు గొల్ల వెంకటయ్య, నాయకులు రాంచంద్రారెడ్డి, తిరుపతిరెడ్డి, షఫీ, రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## అవిశ్వాసం నెగ్గుతుందా ..వీడుతుందా..!



- మెజార్టీ పాలకవర్గ సభ్యులు టిఆర్ఎస్ పార్టీ వారే... - చైర్మన్ వైస్ చైర్మన్ పదవి గండం..
- చైర్మన్, వైస్ చైర్మన్ లపై టిఆర్ఎస్ కౌన్సిలర్ తిరుగుబాటు
- రెండోసారి తెరపైకి వచ్చిన అవిశ్వాస తీర్మానం, తాడో పేడో తేల్చుకోనున్న బిఆర్ఎస్ కౌన్సిలర్
- అవిశ్వాస పెడుతున్నట్లు సంతకాలు పూరించి మాజీ మంత్రికి లేఖ సనుకులంగా రాకపోతే ఓకే..
- జిల్లా కలెక్టర్ కు నోటీస్ ఇస్తామని వెల్లడి.. - నేటితో అవిశ్వాస తీర్మానానికి రానున్న క్లారిటీ..

**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీలో ముసలం నెలకొంది. మున్సిపల్ చైర్మన్ , వైస్ చైర్మన్ పదవి గండం వెంటాడుతుంది. వారిపై అవిశ్వాసం పెట్టే యోచనలో కౌన్సిలర్లు తిరుగుబాటు చేస్తున్నారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డిని ఓటమి పాలవడంతో బిఆర్ఎస్ పార్టీలో ఉన్న మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ వల్లే పార్టీ ఓటమిపాలైందని టిఆర్ఎస్ పార్టీలో క్షేత్రస్థాయి నాయకులు చర్చ మొదలైంది. రానున్న ఎంపీ ఎన్నికల్లో వారిద్దరి వల్ల పార్టీకి మరింత దెబ్బతిన అవకాశాలు ఉన్నాయని అందుకు పట్టుబట్టి వారి పదవుల నుండి వైదొలిగే విధంగా చర్యలు తీసుకోవాలని గతంలో కౌన్సిలర్లు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డికి విన్నవించడం జరిగింది. **మారనున్న రాజకీయం.....!** నూతన ప్రభుత్వం ఏర్పాటుతో వనపర్తి నియోజకవర్గం లో సమీకరణలు వేగంగా మారుతున్నాయి. ఇప్పటికీ ఉమ్మడి జిల్లా అయినా పాలమూరు లో అవిశ్వాస తీర్మానానికి చెక్ పడింది. దీంతో మరింతగా వేడి మొదలైంది. జిల్లాలో మొదటినుంచి ఉన్న మున్సిపాలిటీగా ఉన్న వనపర్తి మంచి గుర్తింపు ఉంది. మున్సిపల్ చైర్మన్ , వైస్ చైర్మన్ పదవిలో కొనసాగుతున్న నేపథ్యంలో వారిని గద్దె దించాలనే వ్యూహంతో ముందుకు సాగుతున్నట్టు తెలుస్తుంది. ఈ ఇద్దరి వల్ల పార్టీకి మరింత నష్టం చేకూర్చే విధంగా ఉందని ఈ అంశంపై మాజీ మంత్రి నిరంజన్ రెడ్డికి బిఆర్ఎస్ కౌన్సిల్ సభ్యులు ప్రత్యేకంగా విన్నవించారు. మాజీ మంత్రి కి రెండోసారి అవిశ్వాస తీర్మానం తెరపైకి తేవడంతో సానుకూలంగా స్పందిస్తారా, లేక స్పందించరా అనేదానిపై తీవ్ర ఉత్కంఠ మొదలైంది. **కాంగ్రెస్ పార్టీ మద్దతు లేకుండానే..!** మున్సిపాలిటీలో అవిశ్వాసం నెగ్గాలంటే ఖచ్చితంగా మెజార్టీ అవసరం. ప్రస్తుతం టిఆర్ఎస్ చెందిన 18 మంది కౌన్సిలర్లు సంతకాలు చేయగా మరో నలుగురు కలుస్తా అవిశ్వాసం నెగ్గుతుంది .కానీ చైర్మన్ వైస్ చైర్మన్ మినహాయిస్తే టిఆర్ఎస్ సభ్యుల సంఖ్య 21 మాత్రమే సంతకాలు చేసిన 18 మందితో మిగతా ముగ్గురు కలిసి వచ్చిన సంఖ్య 21 సభ్యులవుతారు. అదే పార్టీకి చెందిన మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ పదవిలోకి రాజీనామా చేస్తే కాంగ్రెస్ లేదా టిడిపి మద్దతు లేకుండా అవిశ్వాసం నెగ్గడం వీలుకానట్లే. కౌన్సిలర్ అంతా కాంగ్రెస్ మద్దతు లేకుండా అవిశ్వాసం పెట్టాలని భావించడం గమనార్థం. నేటితో తెలనున్న అవిశ్వాస తీర్మానానికి సానుకూలంగా నిర్ణయం తీసుకుంటుందా లేదా అన్నది వేచి చూడాలి. ఈసారి టిఆర్ఎస్ మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి తుది నిర్ణయంతో అవిశ్వాసానికి తేర పడుతుంది , లేదంటే కలెక్టర్ కి నోటీసు ఇచ్చి తీర్మానం చేసే అవకాశాలు ఉన్నాయి. ఏం జరుగుతుందన్నది వేచి చూడాలి.

## అద్వానికి భారతరత్న రావడం సంతోషకరం - బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** బిజెపి వ్యవస్థాపకులు,మాజీ ఉప ప్రధాని లాల్ కృష్ణ అద్వానికి భారతరత్న అవార్డు ప్రకటించడం పట్ల బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము ఆధ్వర్యంలో అద్వానీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు డి. నారాయణ మాట్లాడుతూ...14 ఏళ్లకే ఆర్ఎస్ఎస్ లో చేరి విభాగ్ కార్యదర్శి రాజస్థాన్ ఢిల్లీ రాష్ట్రాలలో సంఘ ప్రచారక్ గా,జన సంఘ్ ఢిల్లీ రాష్ట్ర అధ్యక్షుడిగా, జనతా పార్టీ ప్రధాన కార్యదర్శిగా 1980లో జనతా పార్టీ ఓటమి అనంతరం ఏప్రిల్ 6 న అటల్ బిహారీ వాజ్ పాయ్ తో కలిసి భారతీయ జనతా పార్టీని ప్రారంభించిన వ్యవస్థాపకుల్లో ఒకరిగా నిలిచారని పేర్కొన్నారు. రాజకీయ భీష్మాచార్యుడు ఎల్.కే. అద్వానీ కి దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నతో గౌరవించడం దేశ ప్రజలందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి శ్రీశైలం జిల్లా ఉపాధ్యక్షులు శ్రీమతి సుమిత్రమ్మ రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి, పి విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి చిత్తారి ప్రభాకర్, జిల్లా అధికార ప్రతినిధులు పెద్దిరాజు, గొర్ల బాబురావు, మోర్చాల రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమ్ము సామేలు, కదిరే మధు ,పార్లమెంట్ కో కన్వీనర్ డి ప్రవీణ్, యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు బచ్చు రాము, ప్రధాన కార్యదర్శులు రాయన్న సాగర్, సూగురు రాములు, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి డి నారాయణ , పట్టణ నాయకులు జంగం సురేందర్, విక్రమ్, బొడ్డుపల్లి కొండన్న, బొలెమోని రాములు, సూర్యవంశం శీను, రాఘవేందర్, జనంపల్లి మహేందర్, భూపతి గౌడ్ , ఎద్దుల రాజు, చుక్క సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## గావ్ చలో బస్తీ చలో అభియాన్ కార్యక్రమం - బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** నేటి నుండి జిల్లాలోని ప్రతి పోలింగ్ బూత్ లో గావ్ చలో బస్తీ చలో అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ పేర్కొన్నారు. ఆదివారం బిజెపి జిల్లా కార్యాలయంలో గావ్ చలో బస్తీ చలో (పల్లెకి పోదాం బస్తికి పోదాం) అభియాన్ కార్యక్రమంపై పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేసి, కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా మార్గదర్శనంలో నేటి నుండి 8వ తేదీ వరకు గావ్ చలో బస్తీ చలో (పల్లెకు పోదాం బస్తికి పోదాం) నిర్వహించడం జరుగుతుందని, ఈ అభియాన్ నిర్వహణ కొరకై జిల్లా స్థాయిలో కన్వీనర్ ఇద్దరు కో కన్వీనర్, మండలంలో కన్వీనర్,కో కన్వీనర్, పోలింగ్ బూత్ లో బూత్ సంయోజక్ నియమించడం జరిగిందని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి రాష్ట్ర, ప్రతి మండలానికి జిల్లా నాయకులు ఇన్చార్జిగా నియమించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి శ్రీశైలం , జిల్లా ఉపాధ్యక్షులు సుమిత్రమ్మ రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి, పి విష్ణువర్ధన్ రెడ్డి , జిల్లా కార్యదర్శి చిత్తారి ప్రభాకర్, జిల్లా అధికార ప్రతినిధులు పెద్దిరాజు, గొర్ల బాబురావు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, మోర్చాల రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొమ్ము సామేలు, కదిరే మధు , పార్లమెంట్ కో కన్వీనర్ డి ప్రవీణ్ , యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ గౌడ్, పట్టణ అధ్యక్షులు బచ్చు రాము, ప్రధాన కార్యదర్శులు రాయన్న సాగర్, సూగురు రాములు, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి డి నారాయణ, పట్టణ నాయకులు జంగం సురేందర్ ,విక్రమ్, బొడ్డుపల్లి కొండన్న, బొలెమోని రాములు, సూర్యవంశం శీను, రాఘవేందర్, జనంపల్లి మహేందర్, భూపతి గౌడ్ ,ఎద్దుల రాజు, చుక్క సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# హెూరా హెూరుగా జిల్లా స్థాయి అథ్లెటిక్స్

## తల్లిదండ్రుల కేరింతల నడుమ ముగిసిన సబ్ జూనియర్ అథ్లెటిక్స్



షామీర్ పేట, మేజర్ న్యూస్(ఫిబ్రవరి04):తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలలో ఆదివారం నిర్వహించిన మేడ్చల్ జిల్లా స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు హెూరాహెూరీగా హెూరాహెూరీగా జరిగాయి. వివిధ పాఠశాల నుంచి 200 మంది అండర్-8,10,12 అండ్ 14 బాల బాలికలు పాల్గొని వారి క్రీడా ప్రతిభను చాటారు ప్రారంభ కార్యక్రమంలో నిర్వహలు ఆర్గనైజింగ్ సెక్రటరీ కూరపాటి రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థి దశ ఎంతో ప్రాముఖ్యమై నదని క్రీడలకు మొదటి మొదటి మెట్టు విద్యార్థి దశనని ఈ దశలో ఉపాధ్యా యుల అడుగుజాడలలో ఉత్తమ క్రమశిక్షణలో చదువుతోపాటు ముందుండాల ని విద్యార్థికి కావలసిన శారీరక మానసిక ఉత్సాహం క్రీడల ద్వారా మాత్రమే సాధ్యమని తెలియజేశారు, మేడ్చల్ జిల్లా స్థాయిలో నిర్వహించే ఈ సబ్ జూనియర్ అథ్లెటిక్స్లో ఎంపిక కాబడిన క్రీడాకారులు ఈనెల 10వ తారీకు కొత్తగూడెంలో జరిగే 12వ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ క్రీడా పోటీలలో మేడ్చల్ జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలియజేశారు క్రీడాకారులు మేడ్చల్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని నాగర్ కర్నూల్ జిల్లా అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ సోలాపూర్ స్వాములు, భూపాలపల్లి జిల్లా అసోసియేషన్ కార్యదర్శి సమ్మయ్య, తెలిపారు, క్రీడల అనంతరం విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేసినారు, బహుమతి ప్రధానోత్సవం తల్లిదండ్రుల కేరింతల మధ్య జరిగింది.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ప్రభుదాస్, జాయింట్ సెక్రెటరీ అశోక్, దయాల్, వీర శేఖర్, రవి, మణికంఠ, హర్ష వర్ధన్ రెడ్డి, సురేందర్, శ్యాంసుందర్ మరియుతల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలి

### మేడ్చల్ ఎమ్మెల్యే తనయుడు డాక్టర్ భద్రారెడ్డి



ఘట్కేసర్, మేజర్ న్యూస్(ఫిబ్రవరి, 04) క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించి ముందుకు సాగాలని మల్లారెడ్డి ఎమ్మెల్యే మల్లారెడ్డి తనయుడు భద్రారెడ్డి అన్నారు. మండలంలోని అవుషాపూర్ ద్రోణాచార్య క్రికెట్ మైదానంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఏపీఎల్ క్రికెట్ పోటీలు ఆదివారం సాయంత్రం ముగిశాయి. ఈ కార్యక్రమానికి మల్లారెడ్డి హెల్త్ సిటి డైరెక్టర్ చామకూర భద్రారెడ్డి ముఖ్యఅథితిగా పాల్గొని ఏపీఎల్ లో గెలుపొందిన కింగ్స్ లెవెన్ జట్టుకు ట్రోఫీని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. యువత క్రీడలకు కొంత సమయాన్ని కేటాయించాలని తెలిపారు. ఓడినవారు కుంగిపోకుండ, గెలిచిన వారు ఉప్పొంగి పోకుండ గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బండారి ఆంజనేయులుగౌడ్, మాజీ సర్పంచ్ భిక్షపతిగౌడ్, మాజీ ఉపసర్పంచ్ ఎల్లాని అయిలయ్యయాదవ్. నాయకులు కొట్టే గోపాల్ రెడ్డి, బొడిగే శ్రీనివాస్ గౌడ్, కవాడి వామన్ రెడ్డి, కవాడి కుశలవ రెడ్డి, వీరేశం, దయాకర్ రెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవండి

- మా నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరం
- రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, కోర్పొరేటర్ బిసీగి జంగయ్య యాదవ్

మేడిపల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 04)ః రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ,కోర్పొరెటర్ బిసీగి జంగయ్య యాదవ్ లు అన్నారు. ఈ మేరకు ఉచిత రక్తదాన శిబిరాన్నికి ముఖ్య అతిధిగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచెర్ల ఈడెన్ మార్ట్ వద్దా రాసాల కుమార్ యాదవ్ తండ్రి రాసాల మల్లేష్ యాదవ్ జ్ఞాపకార్థం మా నాన్న పౌండేషన్ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరాన్ని ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ... రక్తం అందక ఎంతో మంది ప్రాణాలు కోల్పోతున్నారని, వారికి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలువాలన్నారు..కోర్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్, రసాల వెంకటేష్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త కిషోర్ గౌడ్ ,కాలని వాసులు పాల్గొన్నారు.



ఉచిత రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న తోటకూర వజ్రేష్ యాదవ్



## ఘనంగా సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డికి వీడ్కోలు


శ్రీకాంత్ రెడ్డిని సన్మానిస్తున్న గ్రామస్తులు.

ధారూర్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 04)ః మండల పరిధిలోని ఎబ్బానూర్ గ్రామంలో సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, గ్రామ పంచాయతీ పాలకవర్గానికి5 సంవత్సరాల పదవి కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఆదివారం గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు. గ్రామ పంచాయతీ సిబ్బందిని సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ... 5 సంవత్సరాల పదవీకాలంలో గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం జరిగిందన్నారు. సర్పంచ్ పదవిని ఒకభాధ్యతగా నిర్వహించి గ్రామాన్ని సస్యశ్యామలం చేశానని ఆయన పదవికే విరమణ కానీ ప్రజా సేవకు కాదని అన్నారు. గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విధుల్లోకి తీసుకోవాలని ఆదేశాలు ఇవ్వడం హర్షణీయం

### సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి మాజీ హోంగార్డుల క్షీరాభిషేకం


సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న మాజీ హోంగార్డులు

కొడంగల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 4): హైకోర్టు నుంచి ఆర్డర్ పొందిన మాజీ హోంగార్డులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని రాష్ట్ర డీజీపీకి సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేయడం హర్షణీయమని మాజీ హోంగార్డులు ఆర్.నాగప్ప, జె.నగేశ్, ఖాసీం, నర్సిములు, ఎండీ.అక్లక్ హుసేన్, నర్సిములు, మల్లికార్జున్ తదితరులు అన్నారు. ఆదివారం స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లిలో జరిగిన కాంగ్రెస్ బహిరంగ సభలో సీఎం రేవంత్‌రెడ్డి హైకోర్టు నుంచి ఆర్డర్ పొందిన మాజీ హోంగార్డులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని రాష్ట్ర డీజీపీకి ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. గత పది సంవత్సరాలుగా కనుమరుగైన హోంగార్డులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఆదేశాలు ఇవ్వడంతో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ హోంగార్డులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 04)ః అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్న సంఘటన కుల్కచర్ల మండల పోలీస్ స్టేషన్ లో చోటుచేసుకుంది. ఎస్ఐ శ్రీశైలం తెలిపిన వివరాల ప్రకారం... అంతారం గ్రామ సమీపంలోని అదే గ్రామానికి చెందిన కావలి శ్రీనివాస్ ట్రాక్టర్ నెంబర్ టీఎస్34 జి4080 దాంట్లో ఇసుక తరలిస్తుండగా పోలీసులు పట్టుకొని అనుమతి పత్రాలు అడగగా డ్రైవర్ లేవని చెప్పడంతో ట్రాక్టర్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీశైలం మాట్లాడుతూ... ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా అక్రమంగా ఇసుక తరలిస్తుస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నేటి నుంచి చెన్గోముల్‌లో

# క్రికెట్ టోర్నమెంట్

★ ప్రారంభించనున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి


మాజీ సర్పంచ్ పెంటన్న.

పూడూరు మేజర్ న్యూస్ (పిబ్రవరి 04)ః క్రీడలతో శరీర దారుధ్యంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని క్రికెట్ ఆర్గనైజర్లు నర్సింలు పాండు ఓ ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని చెన్గోముల్ గ్రామంలో రాకంచెర్ల మాజీ సర్పంచ్ డిసిసి ప్రధాన కార్యదర్శి పెంటన్న ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ టోర్నమెంట్ ప్రారంభోత్సవాన్ని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించినట్లు తెలిపారు విజేతలకు మొదటి బహుమతి రూ..లు 50,000 రన్నర్ కప్ రూ..లు 25,000 వేల నగదు బహుమతి తో పాటు షీల్డ్ కవర్లు అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో ఉండే యువకులో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయటానికి సామాజిక కార్యకర్త పెంటన్న క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఎందరికో పేదలకు, విద్యార్థులకు బాసటగా నిలుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మజీద్ మతిన్ నర్సింలు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** అచ్చంపేట పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలకు అనుబంధంగా నడుస్తున్న వనవాసీ సేవా ప్రకల్ప బాలుర హాస్టల్ విద్యార్థులకు ఆదివారం గద్వాలకు చెందిన కె.సుభద్రమ్మ డ్రస్సులు డొనేట్ చేయడం జరిగిందని పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ మంతటి.క్రాంతికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని భావి భారత పౌరులగా ఎదగాలని ఆకాంక్షించారు వనవాసి సేవా ప్రకల్ప ఆద్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయన్నారు కార్యక్రమంలో సుభద్రమ్మ,నిరేష్ శర్మ,సుమేధా, అవినాష్,పాండురంగం,భాస్కర్, వెంకటేష్,లక్ష్మీనరసింహ, కుమారస్వామి, భాస్కర్,ఉదయ కుమారి,రాధిక పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయ నిర్మాణానికి ఐరన్ అందజేసిన ఉప్పల ట్రస్ట్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణానికి ఐదు లక్షల విలువ చేసే ఐరన్ స్టీల్ ను ఆదివారం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, మిషన్ భగీరథ కార్పొరేషన్ మాజీ వైస్ చైర్మన్, తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ట్రస్టు ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ కు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, దేవాలయ నిర్మాణానికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఉప్పల వెంకటేష్ తెలిపారు.

## ఎస్సై మాధవ రెడ్డిని సన్మానించిన బిఆర్ఎస్ యువ నాయకులు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** స్థానిక రక్షకభట నిలయంలో నూతన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మాధవ రెడ్డి విధులలోకి చేరిన సందర్భంగా ఆదివారం బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు, భారత జాగృతి విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు వట్టేపు కిషోర్, బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సేల్ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, బిఆర్ఎస్ బీసీ సెల్ నాయకుడు శేఖర్ గౌడ్, నాయకులు పరుశురాం తదితరులు ఉన్నారు.

## రూ. నాలుగు లక్షల ప్రొసిడింగ్ కాపీని అందించిన జడ్పిటిసి శంషాద్ ఇస్మాయిల్



**అలంపూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బుక్కాపురం గ్రామంలో ఉన్న ఎస్సీ కమ్యూనిటీ హాలు కొరకు అల్లంపూర్ జడ్పిటిసి నిధుల నుండి నాలుగు లక్షల ప్రెసిడెంట్ కాపీని ఆ గ్రామానికి చెందిన నాయకులకు అందజేశారు. ఆదివారం అల్లంపూర్ పట్టణంలోని జడ్పిటిసి శంషాద్ ఇస్మాయిల్ నివాసంలో ప్రొసీడింగ్ కాపీని అందజేసి ఈ సందర్భంగా జెడ్పిటిసి శంషా ఇస్మాయిల్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి తనవంతుగా ఎల్లప్పుడూ ముందు ఉంటానని జడ్పిటిసి నిధుల నుండి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకై వినియోగిస్తున్నానని గ్రామాల అభివృద్ధి తన ధ్యేయమని గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే ప్రజలు బాగుంటారని అభివృద్ధి కొరకు ఎవరు ముందుకు వచ్చిన నిధులు ఇవ్వడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని ఈ సందర్భంగా అన్నారు. గ్రామాల అభివృద్ధి కొరకు ప్రభుత్వం నుండి ప్రత్యేకంగా నిధులను మంజూరు చేయించి అభివృద్ధి దిశగా గ్రామాలను ముందుకు తీసుకువెళ్తానని అన్నారు. జడ్పిటిసి నిధులను విద్య ,సిసి రోడ్లు తదితర అనేక అభివృద్ధి పనులకు ఉపయోగించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు భాస్కర్ ,మద్దిలేటి ,ఆంజనేయులు, మధు, కోనేరు ఉప సర్పంచ్ నరసింహనాయుడు, ర్యాలంపాడు ఎంపీటీసీ భర్త రఫీ తదితరులు పాల్గొన్నారు.

# ఇది ప్రజల ప్రభుత్వం - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి






**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ఇది ప్రజల ప్రభుత్వం అని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం టౌన్ లోడింగ్ అండ్ అన్ లోడింగ్ హమాలి సంఘం ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన ప్రసంగించారు. మీరంతా కూడా ధర్మం వైపు నిలబడినందుకు మీ అందరి సంక్షేమం కోసం పనిచేయడం నా కనీస ధర్మం అని, ఆయన చెప్పారు. అన్ని విధాలా మీ అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అంతే కాకుండా గడియారం చౌరస్తా వద్ద హమాలి సంఘం సభ్యుల కోసం షేడ్ నిర్మాణం, బోరు బావి ఏర్పాటు కోసం ఫిబ్రవరి చివరినాటికి పూర్తి చేస్తామని, అలాగే ఎండ వేడిమి నుంచి ఉపశమనం చెందేలా కూలర్లు కూడా ఏర్పాటు చేస్తాం అని ఆయన హామీ ఇచ్చారు. ఈ ప్రభుత్వం విద్య వైద్యం పై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది అని, క్లిష్టమైన పరిస్థితుల్లో మనకు ఉపయోగపడే విధంగా ప్రతి ఒక్కరూ తప్పకుండా వారి ఆదాయం వనరులను దృష్టి లో ఉంచుకొని ఆరోగ్య భీమా తప్పక తీసుకోవాలి అని, మీ పిల్లల భవిష్యత్తు ను దృష్టిలో ఉంచుకుని మీ పిల్లలను మంచిగా చదివించాలని ఆయన సూచించారు. అనంతరం ఎమ్మెల్యే ని సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎన్ పి వెంకటేష్, సిరాజ్ ఖాద్రీ, లక్ష్మణ్ యాదవ్, సుధాకర్ రెడ్డి, హమాలి సంఘం సభ్యులు గోనెల నర్సింహులు, గోనెల ఆంజనేయులు, గోకరి నర్సింహులు, కంచనిపల్లి యాదయ్య, గోనెల గోవర్ధన్, గోనెల వేంకట్రాములు, గోనెల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీపీసి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ

- బ్యాగులు సర్టిఫికెట్లను అందజేసిన అధికారులు
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న గద్వాల ఎంప్లాయిమెంట్ అధికారి ప్రియాంక





**అల్లంపూర్ మేజర్ న్యూస్ :** ఏ పి పి సి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ మున్సిపాలిటీలోని బి ఆర్ ఎస్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన మహిళల ఉపాధి శిక్షణ కార్యక్రమంలో, రాష్ట్ర ఉపాధి శిక్షణ నైపుణ్య డైరెక్టర్ అభివృద్ధి ఏపీ ప్రొడక్టివ్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఒకరోజు నిరుద్యోగ యువతకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిల్ డైరెక్టర్ దుర్గారెడ్డి ట్రైనర్ రామ్ రాయల్ జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ ప్రియాంకలు మాట్లాడుతూ ,ఈ శిక్షణలో ఆయా రకాల విభాగాలలో మహిళలకు నైపుణ్యత కల్పించారు. ఈ శిక్షణలో మహిళలు ప్రత్యేక శ్రద్ధ వహించి నైపుణ్యతను వెలికి తీసే విధంగా ముందుకు కొనసాగించాలని వారు అన్నారు. ఒకరోజులో తమ ప్రతిభ కనబరిచిన యువతి యువకులకు వారు ప్రశంస పత్రాలను సైతం అందజేశారు. ఈ నైపుణ్య కార్యక్రమంలో అల్లంపూర్ మున్సిపాలిటీలోని మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వివిధ రంగాలలో మహిళలు ముందుకు కొనసాగేలా వారికి పలు సూచనలు సలహాలను శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీసీలు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన శ్రీ గోపాల దాసుల ఆరాధన ఉత్సవాలు



**ఐజ మేజర్ న్యూస్ :** అల్లంపూర్ తాలూకా ఐజ మండలం ఉత్తనూర్ గ్రామంలో కర్ణాటక దాస సాహిత్యంలో గోపాల విట్టల బిరుదాంకితులైన శ్రీ గోపాల దాసుల ఆరాధన ఉత్సవాలు ఐజ మండలం ఉత్తనూర్ గ్రామంలో కన్నుల పండుగ జరిగాయి. ఆదివారం ఉత్తరారాధన సందర్భంగా దాసుల వారి సన్నిధానంలో సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం, హస్తోదకం, ధన్వంతరి హెూమం నిర్వహించారు. అనంతరం స్వామి వారి ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. టీటీడీ దాస సాహిత్య ప్రాజెక్ట్, మంత్రాలయ మఠం, మంత్రాలయ దాస సాహిత్యం, శ్రీ గోపాల దాసుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన సంతర్పణ చేశారు. ఈ సందర్భంగా వేద పండితులు పురాణ ప్రవచనాలు, హరినామ సంకీర్తనలు, దాసుల వారి సుళధులు ఆలపిస్తూ భజన మండలి సభ్యులు దాసులవారికి భజన పాటలు పాడి భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక తెలంగాణ ఆంధ్ర ప్రాంత భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కులు సమర్పించుకున్నారు.

## గ్రామాల అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ

### - ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



వంగూరు మేజర్ న్యూస్. గ్రామాల అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ వహించనున్నట్లు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఆయన ఆదివారం మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాల అమలుతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. త్వరలోనే 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ 200 యూనిట్ల ఉచిత కరెంట్ హామీలను అమలు చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇల్లు కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. గ్రామస్తుల కోరిక మేరకు వంగూరు నుండి చౌదరి పల్లి గ్రామానికి బీటీ రోడ్డు నూతన పాఠశాల భవనం నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. అనంతరం పాఠశాలలో వంటశాల గదుల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చెన్న కిష్టమ్మ బొజ్జ మధుకర్ రెడ్డి తిరుమలయ్య రమేష్ గౌడ్ వెంకట్ రెడ్డి సతీష్ రెడ్డి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక

సూర్య
www.suryaa.com

లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

వనపర్తి జిల్లా : కొత్తకోట, మదనాపురం, ఆత్మకూర్, అమరచింత, పెబ్బేర్ రూరల్, ఖిల్లాఘనపురం, ఏదుల

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

9948271112,
7702532903